నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

గురువారం | డిసెంబర్ 12, 2024 | www.navatelangana.com

సీసీ రోడ్డు నిర్మాణం పనులు పున:ప్రారంభం

నవతెలంగాణ- జడ్చర్ల



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 25వ వార్డులో సీసీ రోడ్డుల నిర్మాణానికి TUFI DC పనుల కింద 1.40 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఎన్నికల వల్ల ఆగిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని స్థానిక కౌన్సిలర్ లత, సీసీ రోడ్డు నిర్మాణపు పనులు పున:ప్రారంభం. ప్రారంభించారు. కమిషనర్ లక్ష్మారెడ్డి,చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్మన్ సారిక నిర్మాణం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కాలేబ్ ,అల్మాస్, హాజీ,రాఘవేందర్ నరసిం హులు, రాజు,శివ లీల పాల్గొన్నారు.

పేదల కోసమే ఇందిరమ్మ ఇళ్లు

నవతెలంగాణ- నవాబ్ పేట..



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని కాకర్ల పహాడ్ గ్రామంలో లబ్దిదారుల స్థలాలు ఆ గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత గ్రామ కమిటీ నాయకులు మైనోద్దీన్ ,నారాయణ రెడ్డి, బక్క బాలయ్య ,తానెం రాజు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

దిగుబడి లేక

రైతన్న దిగులు

- పెట్టుబడి పెరిగింది.. పంట దిగుబడి తగ్గింది
- ఖరీఫ్ వర్షార్పణం
- రబీకి అందని సహకారం
- అప్పుల పాలైన రైతులు

పెట్టుబడి పెరిగినా.. దిగుబడి బాగా ఉంటుందని ఆశించిన రైతుల ఆశల్లో నీళ్లు చల్లింది. ఇక్కడ ప్రధాన పంటలైనా పత్తి, వరి, మొక్కజొన్నలపై వరుణుడి ప్రభావం తీవ్రంగా పడింది. పంటల దిగుబడి అమాంతం తగ్గిపోయింది. ఇక రబీలోనైనా రైతు కష్టాలు తీరేలా లేవు. పెట్టుబడి సహా అందడం లేదని రైతులు తెలిపారు. ముఖ్యంగా జూన్ నుంచి ఎడతెరపి లేని వర్షాల కారణంగా ఖరీఫ్, రబీ కాలానికి మధ్యగా సాగయ్యే మిర్చికి తెగుళ్ల బెడద తీవ్రం అయ్యింది. మిర్చి దిగుబడి తగ్గిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నవతెంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధానంగా వాణిజ్య పంట. పత్తి సాగు అధికంగా చేస్తారు. వరి, మొక్క, మిర్చి పంటలు సైతం అధికంగానే సాగు చేస్తారు. ఈసారి ఖరీఫ్ జూన్‌లో మొదటి వారంలోనే సాగయింది. విత్తనాలు వేసి మొక్క ఎదుగులకు వచ్చే సరికి పత్తికి వర్షాల తాకిడి అధికమైంది. భూమి చదును చేసి విత్తనాలు, ఎరువులు వేసి పెట్టుబడి పెట్టిన తర్వాత అధిక వర్షాలకు పత్తి పాడైంది. ఎకరాకు 15 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి మూడు క్వింటాళ్లకు మించి రాలేదు. దీంతో జిల్లాలో సాగు చేసిన రైతులు ఆర్థికంగా చతికిలబడ్డారు.



మహబూబ్‌నగర్ జిల్లాలో 82165 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. 32866 బేళ్ల పత్తి దిగుబడి రావాలి. అయితే, అధిక వర్షాల వల్ల 10 వేల బేళ్ల దిగుబడి కూడా వచ్చే అవకాశాలు లేవు. నారాయణపేటలో 1,67,155 ఎకరాల సాగుకు 66,862 వేల పత్తి బేళ్ల దిగుబడి రావాలి. నాగర్‌కర్నూల్‌లో 2,13,532 ఎకరాలకు 85,413 వేల పత్తి బేళ్ల దిగుబడి రావాలి. గద్వాలలో 1,30,740 ఎకరాలకు.. 52,296 వేల పత్తి బేళ్ల దిగుబడి రావాల్సింది. వనపర్తి జిల్లాలో 14,500 ఎకరాలలో వేసిన పత్తికి 5800 వేల పత్తి బేళ్ల దిగుబడి రావాల్సింది. కానీ, మొత్తం దిగుబడిలో 30 శాతం కూడా వచ్చే అవకాశాలు లేవు. దీంతో రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. రైతన్నకు బరోసా ఇచ్చే బ్యాంకులు సైతం పూర్తి స్థాయిలో రుణాలు ఇవ్వలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 4929.41 కోట్లను ఖరీఫ్‌లో ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ 3 వేల కోట్లకు మించి రుణాలు ఇవ్వలేదు. గద్వాలలో రూ.4091.23 కోట్లకు 2969 కోట్లు మాత్రమే రుణంగా ఇచ్చారు.

నారాయణపేట జిల్లాలో 2768 కోట్లకుగాను కేవలం వెయ్యి కోట్లు మాత్రమే రుణం రైతులకు అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో రూ.5447 కోట్లకుగాను 4567 కోట్లను రుణంగా అందజేశారు. వనపర్తి జిల్లాలో 3453 కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2500 కోట్లు మాత్రమే రైతులకు అందజేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంకా రుణమాఫీకాని వారు 30 శాతం మంది రైతులు ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 1,23,102 మంది రైతులు 735 కోట్ల రుణం వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్నారు. గద్వాలలో 95.199 మంది రైతులు 367 కోట్లు, నారాయణపేటలో 94359 మంది రైతులకు 357 కోట్లు నాగర్ కర్నూల్ జిల్లాలో 1,47,500 మంది రైతులు 935 కోట్లు, వనపర్తి జిల్లాలో 88,948 మంది రైతులు 340 కోట్ల రుణం తీసుకున్నారు. వీరిలో ఇప్పటి వరకు లక్ష రూపాయలలోపు రుణం తీసుకున్న వారికి మాత్రమే మాఫీ వర్తించింది. వివిధ కారణాల చేత రుణమాఫీ కాని రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. ఇక బరోసా కింద పంట సహాయం ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినా ఇంతవరకు అమలు కాలేదు.

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన ధాన్యం ధరలు

మక్కలు- 114 క్వింటాల్స్	
ఎక్కువ ధర	: 2427
తక్కువ ధర.	: 2303
మోడల్ ధర	: 2427
వడ్లుఆర్ఎన్ఆర్: 1459క్వింటాల్	
ఎక్కువ ధర	: 2836
తక్కువ ధర.	: 2149
మోడల్ ధర	: 2621
వడ్లు హంసా : 103 క్వింటాల్	
ఎక్కువ ధర	: 2239
తక్కువ ధర.	: 2219
మోడల్ ధర	: 2221
గ్రీన్ గ్రామ్ : 3 క్వింటాల్	
ఎక్కువ ధర	: 5151
తక్కువ ధర.	: 5151
మోడల్ ధర	: 5151
పత్తి : 414 క్వింటాల్	
ఎక్కువ ధర	: 6759
తక్కువ ధర.	: 5001
మోడల్ ధర	: 6549
కందులు : 4 క్వింటాల్	
ఎక్కువ ధర	: 7310
తక్కువ ధర.	: 7310
మోడల్ ధర	: 7310
వేరుశెనగలు : 110 క్వింటాల్	
ఎక్కువ ధర	: 6280
తక్కువ ధర.	: 4221
మోడల్ ధర	: 5169
మొత్తం వచ్చిన రైతులు	**: 176**
మొత్తంవచ్చిన క్వింటల్స్	**: 2206**

అప్పులు మిగిలాయి

నాకున్న రెండు ఎకరాల్లో పత్తి వేశాను. లక్ష రూపాయల పెట్టుబడి అయ్యింది. 30 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అనుకున్నాను. 10 క్వింటాళ్లకు మించి రాలేదు. దీంతో అప్పులు మిగిలాయి. రబీ సాగు కోసం కొత్త అప్పులు చేయాల్సి వస్తోంది.

బాలరాజ్, తాడూరు మండలం నాగర్‌కర్నూల్ జిల్లా

ఖరీఫ్‌లో మునిగాం..రబీలో పంట అంతంతే..

ఖరీఫ్‌లో నిండా మునిగాం. పత్తి ఎకరాకు 15 క్వింటాళ్లు రావాల్సింది మూడు క్వింటాళ్లకు మించి రాలేదు. రబీలో వేసిన మిర్చి పంట సైతం తెగుళ్ల వల్ల మాడి పోతోంది.

సీహెచ్.వెంకటేష్, గుంతకోడూరు, నాగర్‌కర్నూల్ జిల్లా

12న జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన

నవతెలంగాణ- మహబూబ్ నగర్



విద్యార్థుల లో శాస్త్రీయ ఆలోచనలను రేకెత్తించి సమాజానికి ఉపయోగపడే పరిశోధనలను ఆవిష్కరించే విధంగా జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను డిసెంబర్ 12, 13 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాల యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలతో ఏర్పాటుచేసిన సమావేశం లో డిఈవో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రభుత్వ ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాల విద్యార్థులు ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శిస్తారని డీఈవో తెలిపారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయడంలో కీలక పాత్రని డీఈఓ అన్నారు. ప్రదర్శనకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన డీఈఓ కమిటీలను ఆదేశించారు.జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ కమిటీలను సమిష్టిగా సమన్వయంగా విద్య వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ పర్యవేక్షకుల శంభు ప్రసాద్ ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ వివిధ కమిటీల కన్వీనర్లు సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు

- ఎంపీడీవో జయరాం నాయక్

నవతెలంగాణ- నవాబ్ పేట



ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని ఎంపీడీవో జయరాం నాయక్ దర్పల్లి గ్రామంలో లబ్ది దారుల దరఖాస్తు చేసు కున్న వివ రాలు ఇళ్ల స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనూష గ్రామ పెద్దలు నాయకులు తదితరులు ఉన్నారు.అనంతరం చౌడూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలత తో కలిసి పరిశీలించారు.

విద్యార్థినులకు ఘన సన్మానం

నవ తెలంగాణ మహబూబ్‌నగర్



పాఠశాల విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పతకాలు సాధించడం అబినందనీయమని జిల్లా కేంద్రం మోమిన్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం హెడ్మాస్టర్ మిర్జా ఫైజుల్లా బేగ్ అన్నారు. హైదరాబాద్ లోని కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో ఇటీవలే జరిగిన మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ కరాటే పోటీల్లో పాఠశాల విద్యార్థినులు అయేషా బేగం, హఫ్సా బేగం కటాస్ విభాగంలో మెరుగైన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థినులను హెచ్ఎం తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్పర్సన్ సైరా బేగం, ఉపాధ్యాయులు ఖయ్యుం, మహ్మది బేగం, షీల, పీఈటీ ఎండి.రహెమత్, కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా కృష్ణ నాయక్

నవతెలంగాణ మిడ్జిల్



గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల కమిటీని రాష్ట్ర నాయకులు, నర్య నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన మండల కమిటీని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షు లుగా కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కోట్యా నాయక్, మహిళా కార్యదర్శి అంజలమ్మ, కోశాధి కారి తారా సింగ్ కార్యదర్శి హరియ, సభ్యు లుగా శోభ, లలిత తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర స్థాయి గణిత పోటీలకు సాయి చరణ్ ఎంపిక

నవతెలంగాణ -నవాబ్ పేట..



రాష్ట్ర స్థాయిలో జరిగే గణిత టాలెంట్ టెస్టులకు కొల్లూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి సాయి చరణ్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానో పాధ్యా యుడు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం జిల్లా స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్ పోటీలలో నవాబ్ పేట మండల పరిధిలోని కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సాయి చరణ్ 37 మార్కులతో జిల్లా స్థాయి మూడవ ర్యాంకు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు అని తెలిపారు.ఈ నెల 18న రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవాబ్ పేట మండలానికి, కొల్లూరు పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం హర్షణీయం అని అన్నారు.మరింత మెరుగైన స్థాయికి ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు మంచి తీసుకురావాలని సాయి చరణ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలి

- టీజీ యూఎస్ రాష్ట్ర నాయకులు నార్య నాయక్



నవతెలంగాణ- మిడ్జిల్

గిరిజన తాండాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల బలోపే తానికి ప్రతి గిరిజన ఉపాధ్యా యుడు కృషి చేయాలని టీజీ యూఎస్ రాష్ట్ర నాయకులు నార్యా నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నవతెలంగాణ విలేకరితో మాట్లాడుతూ తండాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి గిరిజన ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతీతాండాలలో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటుతోపాటు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. గిరిజన పిల్లల విద్యా బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. గిరిజన ఉపాధ్యాయుల సంఘ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి గిరిజన ఉపాధ్యాయుడు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తారా సింగ్,యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు, అంజలమ్మ ,శంకర్ ,శోభ లలిత, పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- కేవీపీఎస్ మండల కమిటీ సభ్యులు
- తహసీల్దార్ కు వినతి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



కేశవుల ను కులం పేరుతో దూషించి వారిపై ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ మండల నాయకులు అన్నారు. అడ్డాకుల తహసీల్దార్ బుధవారం కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.షాగాపూర్ గ్రామాన్ని కేవీపీఎస్ ప్రతినిధి బృందం సందర్శించి బాధిత కుటుంబాల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల అధ్యక్షులు బాలరాజు,ప్రసాదు, పొన్నకల్ అంజి, మాట్లాడుతూ అడ్డాకుల మండలం, షాగాపూర్ గ్రామంలో 9వ తేదీ సోమవారం రాత్రి దళిత చెన్నకేశవులు గడ్డి వామును అంటుపెట్టిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,బాధిత కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు.బాధితుడు చెన్నకేశవులుతన తన మామ ఐదు బర్లు, మూడు గేదెల కోసం కందూరు గ్రామంలో 35 వేల రూపాయలు పెట్టి 247 గడ్డి కట్టాలను కొని తన పొలం పక్కలో ఉన్న ప్రభుత్వ భూమిలో గడ్డి కట్టలను పెట్టు కున్నట్లు తేలిందన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి, దళిత చెన్నకేశవులు అడ్డువస్తున్నాడని, ఆధిపత్య కులానికి చెందిన రాజేష్, పరమేశు, మల్లికార్జునులు, కేశవులను కులం పేరుతో దూషించి,గడ్డి కట్టలు తీయమని బెదిరించారని, కేశవులు అందుకు నిరాక రించడంతో, వారు కొన్ని గడ్డి కట్టలని కాల్చాలని తెలిపారు. గత వారం రోజులుగా చెన్నకేశవులు కుటుంబాన్ని దాడి చేస్తామని బెదిరిస్తున్నారని, గడ్డి కట్టలు కాల్చిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, దోషులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలని, డిమాండ్ చేశారు.లేకుంటే జిల్లా మొత్తంగా ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు ఎమ్మార్వోను కలిసిన వారిలో నాగరాజు, ప్రశాంత్, నాగవర్ధన్, ఆంజనేయులు,నరేందర్, చిన్నమ్మ,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై మోహన్ బాబు దాడిని ఖండిస్తూ నిరసన



నవతెలంగాణ జడ్చర్ల

జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడిని ఖండిస్తూ జడ్చర్లలో నిరసన..సిఐ ఆదిరెడ్డికి వినతి వార్తను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్ బాబు దాడిని ఖండిస్తూ జడ్చర్లలో .అంబేద్కర్ చౌరస్తా లో సిగ్నల్ గడ్డ వద్ద టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో నిరసన చేశారు.ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. దాడి చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వాస్తవాలను జనాలకు చూపించేందుకు తాపత్రయ పడుతున్న జర్నలిస్టులపై వ్యక్తిగతంగా దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు, నియోజకవర్గం జర్నలిస్టులు అందరూ కలిసి జడ్చర్ల పోలీస్ స్టేషనుకు చేరుకొని సిఐ ఆదిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు రాచాల నరేందర్ గౌడ్ మానే శశికాంత్ రవీందర్ గౌడ్ శ్రీధర్ డేవిడ్ అమర్ దాస్ మల్లేష్ శేఖర్ శ్రీకాంత్ జైపాల్‌హైదర్ అలీఅబ్దుల్లా, కిరణ్ ఫ్రెండ్ అండ్ ఎలక్ట్రానిక్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అంగన్వాడీలు చలో హైదరాబాద్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గురువారం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తల్లి వెళ్లాలని జాంగిర్ కురుమయ్యలు జిల్లా అధ్యక్షురాలు సరోజ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జరినాబేగంకు కలిసి అనుమతిని కోరారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ స్కీం వర్కర్లకు ,అసంఘటిత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 18000 వేల జీతం ఇస్తామని పర్మినెంట్ చేస్తామని, అంగన్వాడీలకు పిఎఫ్ ,ఈఎస్ఐ, బోనసు ,గ్రాటివిటీ, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పిస్తామని అంత్యక్రియలకు 50 వేలు ,ప్రమాద బీమా 10 లక్షలు , రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు ఇస్తామని వాగ్దానం అమలు చేయలేదన్నారు.గురువారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సరోజలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

ట్రస్ట్ పేరుతో విలువైన భూములు ఆక్రమించుకున్న మాజీ మంత్రి

- 24 గంటల్లో తర్వాత న్యాయపరమైన పోరాటం
- కాంగ్రెస్ కార్యదర్శి వినోద్ కుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చనిపోయిన తల్లిదండ్రులైన శాంత నారాయణ ట్రస్ట్ పేరుతో జిల్లా కేంద్రం లోని కోట్లాది విలువ చేసే భూములను ఆక్రమించుకున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఆరోపించారు.బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రిగా పనిచేస్తున్నప్పుడే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికార దుర్వోగం చేస్తూ సర్వేనెంబర్ 25 బైపాస్ రోడ్డుకు అతి సమీపంలో ఎకరం నర భూమిని ఆక్రమించుకున్నారని తెలిపారు.. ఈ నియోజకవర్గంలో 10 సంవత్సరాల ఆయన పాలనలో ఆయనతో పాటు ఆయన అనుచరులు కూడా ప్రభుత్వ భూములను, పేదల భూములను అధికార దుర్వోగం చేస్తూ దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. ఇప్పటికే అనేకమంది బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. వారి కుటుంబంలో స్పోర్ట్స్ రంగంలో ఎవరూ లేకపోయినా ఆ పేరుతో ప్రభుత్వ ఖజానా నుండి కోటి 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆ నిర్మాణాలు చేసినట్లు వారు తెలిపారు. మాజీ మంత్రి 24 గంటల సమయంలో అక్కడ జరిగిన తప్పులు ఇప్పటికైనా పత్రిక ముందుకు వచ్చి నిజాలు చెప్పకపోతే న్యాయమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సి జె బెనహర్, పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

కారుకొండ రామలింగేశ్వరాలయ పునర్నిర్మాణ ప్రారంభం

నవతెలంగాణ నవాబ్ పేట..



మండల పరిధిలోని కారుకొండ గ్రామ సమీపంలో ఉన్న రామ లింగేశ్వర ఆలయం పురాతన కాలంలో నిర్మించబడిందని గ్రామ స్తులు మూకుమ్మడిగా నిర్ణయం తీసుకుని ఆలయ పునర్నిర్మాణం దేవీ దేవతలు సీతా రాముల విగ్రహాలు పునర్నిర్మాణం చేయాలని తెలిపారు. బుధ వారం ఆలయ పూజారుల వేద మంత్రోచ్చారణ తో హెూమం నిర్వహించి పూర్వపు విగ్రహాలను బాలాలయంలో ప్రతిష్ఠంచి నూతన ఆలయ నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో గ్రామస్తులు పురుషోత్తం, బంగ్లా రవి,రాజ్ కుమార్ ,భూపాల్‌రెడ్డి, గోపాల్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీఫ్ మినిస్టర్ కప్ -2024 పోటీలు ప్రారంభం

జడ్చర్ల : చీఫ్ మినిస్టర్ కప్ -2024 పోటీలు. ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,జడ్చర్ల మున్సిపాలిటీ లోని బాదేపల్లి బాలుర జడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలలో చీఫ్ మినిస్టర్ కప్ -2024 పోటీలు. ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ సారిక,కౌన్సిలర్ రఘురాం గౌడ్,ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



భగవద్గీత కంఠస్థ పోటీలలో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ నవాబ్ పేట

మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో జయరాం నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండే భక్తి శ్రద్ధలతో,సనాతన ధర్మాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ ఏర్పాటు చేసిన పోటీలలో విద్యార్థులకు మొదటి రెండవ మూడవ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్య నాయక్ పీఆర్టీయు అధ్యక్షుడు యాదయ్య ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రాధాకృష్ణ శర్మ,లక్ష్మి,సాయి, రవిశంకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | డిసెంబర్ 12. 2024 | www.navatelangana.com

అనారోగ్యంతో హమాలీ కార్మికుడు మృతి

- పరామర్శించిన నాయకులు
- రూ. 5వేలు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలం తిర్మలాయ పల్లె గ్రామానికి చెందిన మేడెపల్లి లక్ష్మన్న హమాలీ కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన మేరకు కుటుంబాన్ని పరామర్శించారు.లక్ష్మన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సహాయం అందించారు.అదేవిదంగా గ్రామస్తులు,మిత్రులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.మృతి చెందిన హమాలి లక్ష్మన్నకి భార్యతో పాటు ముగ్గురు పిల్లలున్నారని గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా గీత జయంతి వేడుకలు



నవతెలంగాణ - వీపనగండ్ల

చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా గీత జయంతి వేడుకలను మోహన్, ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం నిర్వహించారు. గీత జయంతి ఉత్సవాల్లో చిన్నారులు ఆటపాటలు నృత్యాలతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగారి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ నాయుడు నాయుడు మండల సోషల్ మీడియా అధ్యక్షులు జగదీష్, బీఎస్పీ అసెంబ్లీ కన్వీనర్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇల్లు మొబైల్ అప్లికేషన్‌పై అవగాహన



నవతెలంగాణ పెబ్బేరు

మండలంలోని (వై) శాఖాపూర్ గ్రామపంచాయతీ గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ రోజారెడ్డి మిషన్ భగీరథ ఏఈ దెవన్న గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాయవాది,కావలి గోవింద్ బుధవారం ఉదయం గ్రామసభలో ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ అప్లికేషన్ పై పంచాయతీ కార్యదర్శి,ఇంకో అధికారికి జిల్లా కలెక్టర్ సంపూర్ణ అవగాహన కలిగే శిక్షణ ఇచ్చారని ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని,ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో మీ ఇంటికి వచ్చిన అధికారులకు సహకరించాలని ఎంపీఓ రోజారెడ్డి శాఖాపూర్ గ్రామసభలో అవగాహన కల్పించారు.అదేవిధంగా శాఖపూర్ గ్రామ ప్రజలకు గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామంలో గుండుబావి ద్వారా గ్రామపంచాయతీ మంచినీటి సరఫరా చేసేవారు గుండు బావి పైకప్పు నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగిందని అదేవిధంగా ఎమ్మెల్యే మెగారెడ్డి శాఖపూర్ గ్రామాన్ని దత్తకు తీసుకోవడం మా అదృష్టమని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా మా ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టిలో ఉంచామని మా గ్రామ ప్రజలకు మా వంతు కృషి చేస్తానని అయన అన్నారు. గ్రామ సభలోగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 25న హింస నిర్మూలన దినోత్సవం

- వనపర్తి జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి
- మహిళలకు ఐద్వా అండగా..



నవతెలంగాణ వనపర్తి రూరల్

మహిళలకు ఎలాంటి సమస్య వచ్చిన ఐద్వా అండగా ఉంటుందని వనపర్తి జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాల ఘటనలపై ఆమె 27వ వార్డులో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ,అమ్మాయిలపై జరుగుతున్న హింసలపై, యువతులు మహిళలపై జరుగుతున్న అణచివేతలపై పోరాటాలు చేయాలని వారన్నారు.మహిళా చట్టాల పై అందరూ అవగాహన కలిగి ఉండాలని యువతులకు ఏ సమస్య వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే దిశగా ఉండాలన్నారు.ఐద్వా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని, ఎప్పుడు మహిళలకు అండగా నిలుస్తుందని ఆమె అన్నారు. మనం చేస్తున్నటువంటి పోరాటాలను దృష్టిలో ఉంచుకొని నవంబర్ 25న హింస నిర్మూలన దినోత్సవం డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని వారన్నారు. కార్యక్రమంలో శాంతమ్మ, ఇందిరమ్మ ,అంజన్నమ్మ, ఎల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు శిక్ష

నవతెలంగాణ -మదనాపురం

అమరచింత మండలం కొంకనోని పల్లె గ్రామానికి చెందిన లక్ష్మయ్య తండ్రి కర్రెన్న 42 సంవత్సరాల వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్షను వనపర్తి జిల్లా కోర్టు జడ్జి జానకి విధించినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.బుధవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..12-08-2024న డ్రంక్ అండ్ డ్రైవ్ లో 200 రీడింగ్ దాటి దొరకడంతో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.బుధవారం జడ్జీ ముందు ప్రవేశ పెట్టగా జడ్జి జానకి ఐదు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సూచించారు.నిందితుడు లక్ష్మయ్యని మహబూబ్ నగర్ జైలుకి తరలించినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

మీడియాపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం హేమమైన చర్య

నవతెలంగాణ -వీపనగండ్ల

మీడియాపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం హేమమైన చర్యని వీపనగండ్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో ఖండించారు. హైదరాబాదులో మోహన్ బాబు ఫామ్ హౌస్ దగ్గర వర్కింగ్ జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించడం జరుగుతుందన్నారు వారి సమస్య కుటుంబ సమస్య అయిన బహిర్గతం కావడం మంచు మనోజ్ మేరకు మీడియా ప్రతినిధులు జర్నలిస్టులు వార్త సేకరణ చేయడానికి వెళ్ళిన సందర్భంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడడం, జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని కోరారు

22న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభ



నవతెలంగాణ వనపర్తి రూరల్

డిసెంబర్ 22న టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ మహాసభల జయప్రదం చేయాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి గోవర్ధన్, కంపెనీ సెక్రటరీ కె సత్యం పిలుపు నిచ్చారు. వనపర్తి లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి గోవర్ధన్, కంపెనీ సెక్రటరీ కె సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ మహా సభ తీర్మానం చేయబోతుందన్నారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో రామకృష్ణ లైన్మెన్ తదితరులు ఈ యొక్క యూనియన్ లో చేరారని తెలిపారు. వారిని యూనియన్ లోకి కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, కంపెనీ జాయింట్ సెక్రెటరీ ఏ కిరణ్ కుమార్,సర్కిల్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి మస్తాన్, వి బాలరాజు, ట్రెజరర్ ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల హక్కులు సాధించేవరకు సమ్మె

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నందు సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను సాధించడం కోసం రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు జి చంద్రశేఖర్, జనరల్ సెక్రెటరీ వహీద్, ట్రెజరర్ శేఖర్ మాట్లాడుతూ. మా న్యాయపరమైన హక్కులు సాధింపబడే వరకు సమయం కొనసాగిస్తామని ప్రభుత్వం చేసే బెదిరింపులకు లోను కాకుండా మా హక్కులను మేము సాధించుకోవాలని ప్రతిజ్ఞ చేశారని తెలిపారు. ఈ దీక్ష శిబిరానికి మద్దతుగా డీపీఓ సిబ్బంది ,ఎంఐఎస్‌సిఓ, డాటా ఎంట్రీ ఆపరేటర్ లు, పిటిఐ మెసెంజర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, యుఆర్ఎస్ ఉద్యోగులు మద్దతు తెలిపారు.టిపిటియఫ్ రాష్ట్ర నాయకులునారాయణమ్మ, జిల్లా అధ్యక్షులు వీరన్న, ఉమ్మడి జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు యోసేపు, జిల్లా జనరల్ సెక్రెటరీ చిన్న రాములు, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు వెంకటేశ్వర్లు, టీఎన్జీవో ప్రెసిడెంట్, టీజేఏసీ చైర్మన్ వేణుగోపాల్ లు ,సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు.



నిరుపేదలకు లబ్ధి చేకూర్చడమే ఇండ్ల యాప్ సర్వే

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఇల్లు లేని నిరుపేదలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రాజెక్ట్ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని, నాణ్యతగా సర్వే చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.బుధవారం సీఎస్ శాంతి కుమారితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే అంశంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.వనపర్తి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రాజెక్ట్ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని, నాణ్యతగా సర్వే చేయాలని ఆయన ఆదేశించారు. సర్వేయర్లు సర్వే చేయడానికి వెళ్లే ముందురోజు గ్రామాల్లో చాటింపు వేయించాలన్నారు. రాబోయే 20 రోజుల్లో సర్వేను పూర్తి చేయాలన్నారు. సర్వేలో క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ లను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీలను కూడా సర్వేలో ఇన్వాల్వ్ చేయాలన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 6892 ఇళ్లను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే చేయడం జరిగిందన్నారు. సర్వే చేయడానికి ముందే సిబ్బంది ఇళ్లకు పంపి డాకుమెంట్స్ సిద్ధం చేసుకోవాల్సిందిగా చెప్పడం జరుగుతుందన్నారు. 35 గ్రామాల్లో 500 కన్నా ఇండ్లు ఎక్కువగా ఉన్నాయని ఆయా ప్రాంతాల్లో అదనపు సిబ్బంది అవసరం అని, అందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

పక్కాగా గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ

గ్రూప్ 2 పరీక్షను పక్కాగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు. వంద శాతం బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరగకుండా పరీక్షకు ఏర్పాట్లు చేయాలని టీజీపీఎస్సీ ఛైర్మన్ చెప్పారు. ఎలక్ట్రానిక్ వాచ్ లు, మొబైల్స్, ఎట్టి పరిస్థితిలో అనుమతించ కూడదని సూచించారు. నిర్దేశించిన సమయంలోనే అభ్యర్థుల్ని పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని వారు తెలిపారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం 40శాతం మెస్ చార్జీలు పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14 వ తేదీన విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. అందులో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేయాలని వారు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డీఎస్పీ ఉమా మహేశ్వర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ వనపర్తి రూరల్

డిసెంబర్ 15 16 తేదీలలో నిర్వహించే గ్రూప్ టు పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు ఆదేశించారు బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఫోర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, జాయింట్ రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలను టీజీపీఎస్సీ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ నిర్వహించాల్సి ఉంటుందని ఆయన ఆదేశించారు.వనపర్తి జిల్లాలో 8569 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారని అందుకోసం జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటలనుండి 12 గంటల 30 నిమిషాల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుండి 5:30 వరకు నిర్వహించే 2 సెషన్ పరీక్షలు రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్ లు ,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. జాయింట్ రూట్ ఆఫీసర్లు ఉదయం ఐదు గంటలకు స్ట్రాంగ్ రూమ్ వద్ద రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు.ఉదయం జరిగేటటువంటి పరీక్షకు 9 గంటల 30 నిమిషాలకు గేట్లు మూసివేయాలని , మధ్యాహ్నం జరిగే పరీక్షలకు రెండు గంటల 30 నిమిషాలకు గేట్లు మూసి వేయాల్సి ఉంటుందన్నారు. సీసీటీవీ ఏర్పాట్లు, అభ్యర్థులను పకడ్బందీగా పరీక్షించడం, వారికి కనీస సౌకర్యాలు కల్పించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.పరీక్షల నిర్వహణ విధానం, సిబ్బంది బాధ్యతలపై రీజినల్ కోఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో పాల్గొన్నవారు జెడ్పి సీఈఓ యాదయ్య, తహసీల్దార్ కిషన్‌నాయక్, చీఫ్ సూపరింటెండెంట్ ,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, జాయింట్ రూట్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ ,తదితరులు ఉన్నారు.

గ్రూప్ 2 పరీక్షకు నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతి లేదు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు నిర్ణీత సమయానికి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు.బుధవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లుతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఉదయం 10 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుండి 5.30 వరకు నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు అభ్యర్థులు నిర్ణీత సమయం అంటే ఉదయం 9.30 మధ్యాహ్నం అయితే 2.30 కి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని,. విద్యార్థులు ఈ విషయాన్ని అర్థంచేసుకుని పాటించాలని ఆయన కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు ఒరిజినల్ గుర్తింపు కార్డు మాత్రమే తీసుకొని రావాలని కలర్ జీరాక్స్ కాపీ తెచ్చిన చెల్లదని ఆయన అన్నారు.సంబంధిత అధికారులకు సూచనలు చేస్తూ ఒకరోజు ముందుగానే అన్ని పరీక్ష కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్యం చేయించాలని, తాగునీటి సౌకర్యం, పరీక్ష కేంద్రాన్ని గుర్తించేందుకు సైన్ బోర్డ్‌లు, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ల కు ఆయన ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే సమయాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆయన ఆదేశించారు.పరీక్షలు జరిగే రెండు రోజులు అన్ని పరీక్ష కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని విద్యుత్ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రథమ చికిత్స ఏర్పాట్లు, అవసరమైతే ఉపయోగించడానికి ఒక 108 అంబులెన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని ప్రాపర్ గా చెక్ చేసే విధంగా పోలీస్ సిబ్బందిని పరీక్ష కేంద్రంలో కేటాయించాలని పోలీస్ శాఖకు ఆయన సూచనలు చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా పరీక్షా కేంద్రాల రూట్లలో ఎక్కువ సంఖ్యలో బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారిని ఆయన ఆదేశించారు. పరిక్ష నిర్వహించే రోజుల్లో పరీక్షలకు సంబంధించిన ఏదైనా సమస్యలు వస్తె విద్యార్థులు లేదా ఎవరైనా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08545-233525 నెంబరును ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలియజేశారు. గ్రూప్ 2 పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు ఈ సమావేశంలో. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వ్యవసాయ కళాశాల, మైనార్టీ కళాశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదులను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని ఆయన చెప్పారు .విద్యార్థుల సమక్షంలో స్టాక్ ను దించుకోవాలని ఆయన సూచించారు. వంట సామాగ్రికి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరీ డేట్ తప్పనిసరిగా చూసుకోవాలని ఆయన తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్వైజర్లు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆయన సూచించారు ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వన్డే విద్యార్థులకు వడ్డించాలని అయన అన్నారు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.



ఆటల పోటీలు ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

సీఎం కప్ టోర్నీలో భాగంగా గ్రామస్థాయిలో గెలిచి మండల స్థాయికి వచ్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. వాలీబాల్, ఖో ఖో ,ఆటలను ఆయన కాసేపు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని పొందడానికి ఉల్లాసంగా ఉండటానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తా యని ఆయన అన్నారు. సీఎం కప్ టోర్నమెంటులో భాగంగా వనపర్తి జిల్లా నుంచి రాష్ట్ర స్థయి పోటీలకు విద్యార్థులు వెళ్లాలని, గెలుపోటములు సహజమని అనుభవంగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాలని ఆయన అన్నారు.

అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామాలలో సర్వే జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. సర్వేలో వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆయన సూచించారు. యాప్ లో సాంకేతిక సమస్యలు ఏవైన ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సర్వేయర్లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీవో ,పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి

నవతెలంగాణ పెబ్బేరు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. బుధవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని క్రీడా మైదానంలో ముఖ్యమంత్రి కప్ మండల స్థాయి క్రీడలను మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్-పర్సన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని వారి వారి ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. అలాగే క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందని ఈ సందర్భంగా వివరించారు. ఇ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి,మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు,మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,స్థానిక ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు మేకల సుమతి ఎల్లయ్య యాదవ్,ఎల్లస్వామి ,పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు,యువ నాయకులు,క్రీడా ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎంసిహెచ్ ఆసుపత్రిలో డాక్టర్‌ను ఏర్పాటు చేయాలి

- ప్రజాసంఘాల నాయకులు



నవతెలంగాణ వనపర్తి రూరల్

ఎంసీ హెచ్ ఆసుపత్రిలో స్కానింగ్ తీసే విధంగా డాక్టర్ ను ఏర్పాటు చేయాలని, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు . బుధవారం వనపర్తి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నర్సింగాయపల్లి దగ్గర ఉన్న ఎంసీ హెచ్ ఆసుపత్రిని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ఉండి కూడా వాటిని తీయడానికి డాక్టర్ లేక మూత పడి ఉందని దీని మూలంగా పేషెంట్లు, గర్భిణీ స్త్రీలు బయటకు వెళ్లి రాత్రింబవళ్లు కావలి ఉంటూ స్కానింగ్ తీసుకోవాల్సి వస్తుందన్నారు. ప్రవేట్ స్కానింగ్ సెంటర్ల వద్ద ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేస్తున్నారని వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఆస్పత్రి ఉండి డాక్టర్ ను ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని వారన్నారు. ఈ ఆస్పత్రిలో 24 గంటలు మంచినీటి సమస్య లేదని సులబ్ కాంప్లెక్స్ ల వద్ద ప్రైవేటు వ్యక్తులు ఒక బకెట్ వేడినీరు ఇవ్వడానికి 40 రూపాయల నుంచి 60 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆసుపత్రి బిల్డింగ్ లో పైప్ లైన్ లీకేజీలుగా ఉన్నాయని వీటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని వెంటనే వీటిపై చర్య తీసుకొని 24 గంటలు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ తీసే విధంగా డాక్టర్ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ టాయిలెట్స్ నిర్మించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి ,డి కురుమయ్య, ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, జిల్లా కార్యదర్శి ఉమా, రేణుక ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, టౌన్ కమిటీ సభ్యులు జి బాల స్వామి,డివైఎఫ్ఐ నాయకులు మహేష్, పాల్గొన్నారు.



విద్యారంగాన్ని బలోపేతం చేయాలి : టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ -వీపనగండ్ల

ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలనిటీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం బుధవారం యుటిఎఫ్ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం బలోపేతం చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలన్నారు. మౌలిక వసతులను కల్పించాలన్నారు ఉపాధ్యాయులకు డీఎల్ఏలు ,పిఆర్సి ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యల కోసం యూటీఎఫ్ రాజీలేని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టీఎస్ యూటీఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా బక్కన్న మండల అధ్యక్షులుగా రామచంద్రయ్య ప్రధాన కార్యదర్శిగా స్వామి, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, రోహిణి, కోశాధికారిగా దేవేందర్, కార్యదర్శులుగా శ్రీనివాసులు రంజిత్, శ్రీలత, రాములు ,గోవిందు నాయక్ ,రవి, సుస్మిత, వనితఉన్నారు. ఈ కార్యకమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు పి శ్రీనివాసులు, బలరాం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా చేపట్టనున్న పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. నూతన దేవాలయం నిర్మించడానికి ముందుకొచ్చిన నిర్వా హకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు, నాయకులు సంజీవ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాసరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, సురేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రధాన ధ్యేయం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని కారుకొండలో నూతన పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని బడి, గుడితో పాటు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. బుధవారం నియోజకవర్గంలోని బిజినేపల్లి మండలం కారుకొండ గ్రామంలో పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి హాజరైన ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు హెచ్‌సీఎల్ కంపెనీ సుబ్రహ్మణ్యం పాఠశాల నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గుడి బడితో పాటు రహదారులు, విద్యుత్ సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, మాజీ సర్పంచి వట్టెం అమృత్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, కారుకొండ గ్రామ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచి మిద్దె శ్రీశైలం, మామిళ్ల విష్ణు, సీనియర్ నాయకులు చిన్నయ్య గౌడ్, వెంకట్రావు, యూనియన్ నిరంజన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మిద్దె మల్లేష్, మాజీ ఎంపీ టీసీ మిద్ది నాగమ్మ, హెచ్‌ఐసీ కంపెనీ జీఎం.సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచి బాలరాజు, స్కూల్ హెచ్‌ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

13న ఉద్యోగ మేళ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు తెలిచేయడం ఏమనగా ఉపాధి, శిక్షణ శాఖా, నాగర్‌కర్నూల్ వారి ఆధ్వర్యంలో ఒప్లివాల్ హెల్త్ సోలుషన్స్ ప్రైవేటు లిమిటెడ్ (మెడ్ ప్లేస్), హైదరాబాద్ వారి ద్వార 120 ఫర్మాసిస్/ సీఎస్‌ఏ /జునియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగ ఖాళీల భర్తీకి ఉద్యోగ మేళ తేది.13.12.2024న ఉదయం 10.30గంటల నుంచి నిర్వహించబడును. ఇందుకు గాను అర్హత ఆసక్తి గల డిప్లొమా ఇన్ ఫార్మసీ/ బి.ఫార్మసీ/ 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఆ పైన చదివిన 18 నుంచి 35ఏళ్ల లోపు నిరుద్యోగ అభ్యర్థులు అర్హులు. ఉద్యోగ మేళ నేషనల్ ఐటీఐ కళాశాల, మెయిన్ రోడ్, ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర, నాగర్‌కర్నూల్ నందు నిర్వహించబడును. ఎన్నిక అయిన అభ్యర్థులకు నెలకు రూ.16వేల నుంచి రూ.25వేల వరకు జీతంతోపాటు వసతి సౌకర్యం కల్పించబడును. ఎన్నిక అయిన వారికీ హైదరాబాద్‌లోని వివిధ మెడ్ ప్లేస్ స్టోర్స్ నందు నేరుగా ఉద్యోగం కల్పించబడును ఇతర వివరాలకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం సిబ్బందిని, ఈ క్రింది ఫోన్ నంబర్ల ద్వార సంప్రదించవచ్చును 9701200819, 9885462005.

బ్యాంకు సేవలు ఉపయోగించుకోండి

- బ్యాంకు మేనేజర్ ఓబులేష్

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరును తెలంగాణ రాష్ట్ర వికాస్ బ్యాంకుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తేది.27.12.2024 నుంచి 31.12.2024 వరకు ప్రస్తుత ఏపీజీవీబీ బ్యాంక్ సేవలు నిలిచిపోనున్నాయి. కాబట్టి ఈనెల 27 వరకు బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ ఓబులేష్ బుధవారం తెలిపారు. కాబట్టి మండల ప్రజలు ఈనెల 27వ తేదీ లోపల తమ తమ బ్యాంక్ సేవలు వినియోగించుకుని బ్యాంకు సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

ఆధ్యాత్మికత భావన అలవర్చుకోవాలి

నవతెలంగాణ - తెలకపల్లి

ప్రతివ్యక్తి ఆధ్యాత్మికత భావన కలిగి ఉండి సేవ సహకార గుణాలు, భక్తి భావాలను పెంపొందించుకోవాలని ఎల్ఐసి ఏజెంట్ సివి.రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ మద్భ భగవద్గీత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సామూహిక గీతా పారాయణం నిర్వహించారు.కార్యక్రమంలో భజన బృందం సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఆపద్బాంధవులు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

అనారోగ్యంతో బాధపడుతూ అర్థాంతరగా మృతి చెందిన ఎంతో మంది బడుగు బలహీన వర్గాల పేదల కుటుంబాలకు తమ వంతు సహాయ సహకా రాలు అందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బెక్కరి రాజశేఖర్ రెడ్డిలు నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన నప్పురి దశరథ(55), ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన వల్లెపు మల్లయ్య(50), ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన కొమ్మగోని పెంటయ్య(55) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బెక్కరి రాజశేఖర్ రెడ్డిలు వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపం తెలిపి రూ.5వేల చొప్పున బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ కృపయ్య, కో-ఆప్షన్ కలీల్ పాషా, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి దార బంగారయ్య, యూత్ కాంగ్రెస్ మండల మాజీ ప్రెసిండేట్ కంఠం విజయుడు, విజెందర్, ఉర్కొండ పేట ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీ మెంబర్, కంఠం వెంకటేష్, బండి శ్రీకాంత్, బండి మాధవులు, కంఠం ప్రవీణ్, లక్ష్మణ్ కుమార్ గౌడ్, ప్రేమయ, సందీప్ కుమార్, జగదీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'మానవ జీవితానికి దిక్సూచి భగవద్గీత'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

సమాజంలో మనిషి ఏ విధంగా జీవించాలో, తోటి ప్రాణులతో ఎలా ప్రవర్తించాలో శ్రీకృష్ణుడు భగవద్గీత రూపంలో లోకానికి అందించాడని కవి, రచయిత, తెలుగు భారతి సంస్థ ప్రధాన కార్యదర్శి వేదార్థం మధుసూదన శర్మ అన్నారు. గీతా జయంతి ఉత్సవాలను బుధవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన శర్మ ప్రసంగిస్తూ, వేదాలు, ఉపనిషత్తుల సారమే భగవద్గీత అని, నిత్యజీవితంలో మానవులు ఎదుర్కొనే ఏ చిక్కు సమస్య కైనా భగవద్గీత ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం గీతా జయంతి సందర్భంగా, విద్యార్థులకు భగవద్గీతా కంఠస్థ పోటీలను నిర్వహించారు. విజేతలకు మధుసూదన శర్మ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గీతాధ్యయన బృందం సభ్యులు,కొప్పుల బాల నారాయణ, దర్జీ శ్రీనివాసులు, బాండేకర్ ప్రవీణ్ కుమార్, కట్టా సాయి రాం, డా.పిట్టల సత్యం, కొప్పుల చిన్నయ్య, వేముల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

శివుని గుట్ట ఆలయ నిర్మాణాలకు విరాళం..

నవతెలంగాణ- వెల్దండ

మండల కేంద్రం సమీపంలోని శివుని గుట్ట ఆలయ నిర్మాణాల మరమ్మత్తు పనులకు మండల కేంద్రానికి చెందిన పిల్లి దేవేందర్ రూ.20వేల విరాళం బుధవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ మద్దతుగా తమ వంతు సహకారంగా మద్దతుగా నిలుస్తామన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



అచ్చంపేట..



కొల్లాపూర్ రూరల్..

నవతెలంగాణ-అచ్చంపేట

ఈనెల 14, 15 రెండు రోజులలో నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) మూడవ మహాసభలు ఘనంగా నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. బుధవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 14న భారీ బహిరంగ సభ ర్యాలీ ఉంటుంది. ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు పాల్గొంటారని తెలిపారు. 15న ప్రతినిధుల సభ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ పాల్గొంటారని తెలిపారు. పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయక్, మండల సెక్రెటరీ ఎస్.మల్లేష్, బలుమూరు, లింగాల సెక్రటరీ శంకర్ నాయక్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శివకుమార్ రాములు, మండల కమిటీ సభ్యులు సయ్యద్, సైదులు, తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం యన్మన్‌బెట్ల గ్రామంలో అచ్చంపేట పట్టణంలో ఈనెల 14, 15తేదీలలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో యన్మన్ బెట్ల గ్రామ శాఖ కార్యదర్శి జల్లాపురం సురేందర్, ఎండీ.భాష, రాజు, సంజీవ్ ఉన్నారు.

వంగూరు : మండలంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.బాలస్వామి పాల్గొని అచ్చంపేట పట్టణంలో డిసెంబర్ 14 15 తేదీలలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కంబాలపల్లి మధు శేఖర్ సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అచ్చంపేట పట్టణంలో ఈనెల 14, 15 తేదీలలో జరుగనున్న నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభల గోడపత్రికను కొల్లాపూర్ పట్టణంలో విడుదల చేశారు.కార్యక్రమంలో సాయికుమార్, సంజు, స్వామి, రవి, రాజు, రామస్వామి, బాలస్వామి, చంద్ర పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యుడు ఈశ్వర్, మండల నాయకులు ఎస్.హనుమంతు, శ్రీనివాసులు, ఆంజనేయులు, మమియా, తిరుపతయ్య, లలిత, దేవమ్మ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) శాఖ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు విజయ గౌడ్, హుస్సేన్, శివయ్య, అబ్బాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : అచ్చంపేట పట్టణంలో ఈ నెల 14, 15వ తేదీలలో జరిగే సీపీఐ(ఎం)జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు కోరారు. మండలంలోని లింగసానిపల్లి గ్రామంలో బుధవారం మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా కన్వీనర్ బొల్లెజగన్ సిఐటియు మండల నాయకులు అర్జున్, మరియు శంకర్, నాగేంద్రం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లి..



పెంట్లవెల్లి..



వంగూరు...



కొల్లాపూర్..

గురుకుల పాఠశాలల పనివేళలు సవరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

వివిధ యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకుల విద్యాసంస్థల్లో పాఠశాలల పనివేళలు శాస్త్రీయంగా ఉండేలా సవరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో వివిధ గ్రామాలలో బుధవారం చేపట్టిన సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయుల నిరంతర కృషి వలన గురు కుల విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అత్యద్భుత ఫలితాలను సాధిస్తున్నారనీ, కానీ ఉపాధ్యాయుల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకులాలు చాలా చోట్ల స్వంత భవనాలు లేక కనీస సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని వాపోయా రు. ఉపాధ్యాయులకు సామాజిక, ఆర్థిక భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, శాశ్వత నియామకాలు లేకుండా కాంట్రాక్టు గెస్ట్ పేరిట కొనసాగుతున్న ఉపాధ్యాయులకు కనీస మూలవేతనం అమలు చేయాలని, హెల్త్ కార్డుల మంజూరీ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని,హాస్టల్ నిర్వహణ బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను మినహాయించి కేర్ టేకర్లను, వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కుటుంబ సంక్షేమ నిధి అనే పథకం అమలు చేస్తున్నదని ఈ పథకంలోని ఎవరైనా సభ్యులు అకాల మరణం చెందితే వారి కుటుంబానికి రూ.6 లక్షల ఆర్థిక సహాయం ఎటువంటి షరతులు లేకుండా ఉపాధ్యాయుల చందాలతో అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పి.రామేశ్వరయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.నెహ్రూప్రసాద్ మండల కమిటీ సభ్యులు మల్లేశ్ మహేష్, గురుకులాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

- టీయూడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్



నవతెలంగాణ-కొల్లాపూర్

జర్నలిస్టులపై దాడికి పాల్పడిన సినిమా హీరో మంచు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సినీ హీరో మోహన్ బాబుపై కొల్లాపూర్ టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని జల్ పల్లిలో సినీనటుడు మోహన్ బాబు ఆయన బౌన్సర్లు మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో తీవ్రగాయాల పాలై మీడియా ప్రతినిధులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, జర్నలిస్టులపై హత్యాయత్నానికి పాల్పడిన మోహన్ బాబుతో పాటు బౌన్సర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కొల్లాపూర్ సీఐ మహేష్‌కు, కొల్లాపూర్ రాజాస్వ మండలాదికారి బన్సీలాల్‌కు కొల్లాపూర్ యూనియన్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పుల్లయ్య, సురేష్, కోశాధికారి నరసింహ, జర్నలిస్టులు వినోద్, వెంకటస్వామి, కేశవ్, రాజేష్ గౌడ్, చాంద్ పాషా, వెంకటేష్ చారి, సతీష్, రాయుడు, వీరాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్లను ప్రయోజనాల కోసమే వాడాలి

- జిల్లా షీ టీం ఇన్‌ఛార్జీ విజయలక్ష్మి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మనం ఉపయోగించే మొబైల్ ఫోన్లను అవసరాల కోసం ప్రయోజనాల కోసం మాత్రమే వాడాలని జిల్లా షీ టీం ఇన్‌చార్జీ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యువతను రక్షించుకుందాంపై అవగాహన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులు సోషల్ మీడియా వినియోగం పెరిగిన తరువాత సమకాలీన విషయాలు, సామాజిక సమస్యల గురుంచి విదార్థులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని ఇన్‌స్టా, ఫేస్ బుక్ అంటూ ఎక్కువగా మొబైల్ ఫోన్‌లలో చాటింగ్ చేస్తూ కొత్త పరిచాయలతో మోసపోతున్నారని, మొబైల్ ఫోన్లలో జాగ్రత్త ఉండి చాటింగ్లను తగ్గించాలి. ఆన్‌లైన్ మోసాలకు దూరంగా ఉండాలి. బడిలో ఆట పాటలకు ప్రాధాన్యం ఇచ్చి దినపత్రికలు చదివి సామాజిక అంశాలపై ప్రోత్సహించాలని ఆమె విద్యార్థులకు, ఉపాధ్యాయురాలకు సూచించారు. మొబైల్ వాడకం వలన వచ్చే లాభాలు నష్టాలు విద్యార్థులకు స్కూల్ డేస్ నుంచే తెలియాలని అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రయాణంలో ఉన్న అమ్మాయిలు, మహిళలు టీ సేఫ్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకొని ప్రయాణంలో ఉన్నపుడుతప్పక యాప్‌ను ఉపయోగించుకోవాలన్నారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైనాపుడు తప్పకుండ షీటీంని సంప్రదించిన ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని, ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని జిల్లా షీ టీం ఇంచార్జ్ విజయలక్ష్మి సూచించారు. అనంతరం భరోసా కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీలత విద్యార్థులకు ఫోక్సో చట్టం, భరోసా కేంద్రం సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం బృందం వెంకటయ్య, స్థానిక పోలీస్ స్టేషన్ రాజు, కేజీబీవీ ఇంచార్జి రంగమ్మ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి..

- మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు



నవతెలంగాణ - ఊరుకొండ

క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని.. విద్యార్థులు చదువుతోపాటు ఏకాగ్రతను పెంపొందించే క్రీడల్లో రాణించాలని మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఊరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి కప్-2024 మండల స్థాయి ఆటల పోటీలలో కబడ్డీ (బాలురు) 4 జట్లు, (బాలికలు) 4 జట్లు, వాలీబాల్ (బాలురు) 4 జట్లు, వాలీబాల్ (బాలికలు) 3 జట్లు, ఖో-ఖో (బాలురు) 4 జట్లు, ఖో-ఖో (బాలికలు) 5 జట్లు పాల్గొని హోరాహోరీగా పోటీపడ్డారు. అదేవిధంగా అథ్లెటిక్స్‌లో భాగం గా రన్నింగ్‌లో 100, 200, 400, 800 మీటర్ల ఫార్మాట్స్, త్రో బాల్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయి టోర్నమెంటులో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈనెల 16న జిల్లా స్థాయిలో టోర్నమెంట్స్ ఉంటాయని తప్పనిసరిగా పాల్గొనాలని వారు సూచించారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ కోటి, ఎంఈఓ మురళిమోహన్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపఓ లక్ష్మణ్ నాయక్, పీడీలు జగన్, జంగమ్మ, పిఈటిలు రాధిక, బాలరాజ్, భీమ్, శివ, హర్షియా, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జైళ్ళ శాఖ పెట్రోల్ పంపులో 10 రూపాయల కాయిన్స్ చెల్లవట..!

- వినియోగదారులను వెనక్కి పంపుతున్న నిర్వాహకులు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పది రూపాయల నాణ్యాలు తీసుకోకపోతే కఠిన చర్యలు తప్పవని ఒకవైపు ఆర్బీఐ, మరోవైపు బ్యాంకు అధికారులు సూచిస్తున్నప్పటికీ కొంతమంది నిర్లక్ష్య ధోరణితో ముందుకు సాగుతున్నారు. పట్టణంలోని జైలు సమీపంలో ఉన్న జైళ్ల శాఖ పెట్రోల్ పంపులో పది రూపాయల నాణ్యాలు తీసుకోకుండా వినియోగదారులను వెనక్కు పంపుతున్నారు. బుధవారం పట్టణానికి చెందిన ఒక వ్యక్తి పంపులో పెట్రోల్ పోయించుకున్న తర్వాత 14 పది రూపాయల నాణ్యాలు ఇవ్వగా పంపు నిర్వాహకులు వాటిని తీసుకోవడం లేదంటూ నిరాకరించారు. కేవలం ఒకటి లేదంటే రెండు మాత్రమే తీసుకుంటామని ఇంత పెద్ద మొత్తంలో 10 రూపాయల నాణ్యాలు తీసుకోవడం లేదని కారాకండిగా చెప్పినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్ పంపులు పది రూపాయల కాయిన్స్ తీసుకోకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న పంపులు తీసుకోకుంటే ప్రైవేట్ వ్యాపారులు ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి జైళ్ళ శాఖ పెట్రోల్ పంపు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.



కల్వకుర్తిలో రెండు లక్షల విలువైన నిషేధిత గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రెండు లక్షల విలువైన నిషేధిత పొగాకు గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు.హైదరాబాద్ చౌరస్తాలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా నరసింహ అనే వ్యక్తి పోలీసులను చూసి ఆటో వెనక్కి తిప్పి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. ఆటోలో తనిఖీలు నిర్వహించగా అందులో పొగాకు సంబంధించిన గుట్కా ప్యాకెట్లు లభ్యమైనట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన క్రాంతి కుమార్ అనే వ్యక్తి సూచనతో కల్వకుర్తికి గుట్కా ప్యాకెట్లు విక్రయించడానికి వచ్చినట్లు నరసింహ తెలిపినట్లు పోలీసులు వివరించారు. సాగర్, విమల్, నవరతన్, పాన్ మసాలాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా నిషేధిత పాన్ మసాలాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పాన్ మసాలాల అమ్మకాలపై ప్రత్యేకంగా నిల ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. విలేకరుల సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీల హక్కుల కోసం ఉద్యమించండి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-కొల్లాపూర్

అంగన్వాడీల హక్కులకై ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం కొల్లాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి వెంకటరమణమ్మకి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచారన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైనా అంగన్వాడీలను పట్టించుకోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేల ఇచ్చి, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి, సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించి, వారి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల నుంచి బీఎల్ఓ డ్యూటీ చేసిన వారికి డబ్బులు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీల సమస్యలపై శీతాకాల అసెంబ్లీ సమావేశంలో మాట్లాడి వారి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జయలలిత, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు ఉసేనమ్మ, శోభ, శ్యామల, ధర్మావతి తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

- ఏపీఎం నిరంజన్



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రతి స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నడిగడ్డ గ్రామ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి స్వయం సహాయక సంఘాలు పొదుపులు చేసుకోవాలని స్త్రీ నిధి రుణాలు సక్రమంగా చెల్లించాలని సూచించారు. 18ఏళ్ల నుంచి 59ఏళ్ల వరకు ఇన్సూరెన్స్ చేసుకుంటే లోన్ ఇన్సూరెన్స్ అనగా బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో చెల్లించకుండా మిగిలిన బ్యాలెన్స్‌లో చనిపోయిన వ్యక్తికి రుణమాఫీ అవుతుం దని, తర్వాత ప్రమాద బీమా సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు ఏదైనా ప్రమాదం జరిగినచో వారికి రూ.10లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. శ్రీనిధి నుంచి లోను తీసుకున్న సభ్యురాలు అనివార్య కారణాలవల్ల చనిపోతే చనిపోయిన నాటికి తీసుకున్న రుణము మిగిలిన రుణము మాఫీ అవుతుంది. కాబట్టి ఇటువంటి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు భీమమ్మ, సుగుణమ్మ, జయమ్మ, శ్రీనిధి మేనేజర్ నాగరాజ్, సీసీ సుజాత, వివోఏ రజిత, మహిళలు పాల్గొన్నారు.

మత్తు భలే గమ్మత్తు



నవతెలంగాణ-తాడూర్

మత్తు బలే గమ్మత్తు తాడూరు మండల కేంద్రంలోని మద్యం సేవించి రోడ్డు ప్రక్కల యమ దర్జాగా నిద్రిస్తున్న మద్యం ప్రియుడు ఇలా రోడ్డు ప్రక్కల కింద పడి అలాగే నిద్రలోకి జారుకున్నాడు. వాహనాలు వచ్చి పొరపాటున అతనికి పయనంగా పోతే ప్రాణాలకే ముప్పు అని రోడ్డుపై వెళ్లే వాహనదారులు, నడుచు కుంటూ వెళ్లేవారు అతని వైపు చూసుకుంటూ వింతగా నవ్వుకుంటూ వెళ్లిపో తున్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి తాడూరు మండల కేంద్రం లోని విచ్చలవిడిగా బెల్టు షాపులు ప్రతి వీధిలో ఉన్నాయి. అర్ధరాత్రి అయినా మద్యం అందుబాటులో ఉంటుంది. ఎక్సైజ్ అధికారులు ఎవరూ పట్టించుకోవ డం లేదని ఎవరికి ముట్టే మామూలు వాళ్లకు ముడుతున్నాయని, అందుకే వారిని ఎవరూ పట్టించుకోవడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు.ఇకనైనా బెల్టు షాపులను నివారించాలని అధికారులను వేడుకుంటున్నారు.

లారీని ఢీకొని.. ఇద్దరు వ్యక్తులు దుర్మరణం..

నవతెలంగాణ - ఊర్కొండ

లారీని ఢీకొని ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామ శివారులోని బస్టాండ్ సమీపంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కి చెందిన రాం ప్రకాష్(34), లవకుశ(35) ఇద్దరు వ్యక్తులు తమ వృత్తిలో భాగంగా రోజు వారి ఫాల్ సీలింగ్ పనులు ముగించుకొని.. మోటార్ సైకిల్‌పై మిడ్జిల్ మండల కేంద్రానికి వెళ్తుండగా.. ప్రమాదశాత్తు బైక్ టైర్ పంచర్ అవ్వడంతో.. ఆగి ఉన్న లారీని ఢీ కొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై వీరబాబు తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్



నవ తెలంగాణ - నారాయణపేట

సీఎం కప్పు క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలను కోటకొండ గ్రామంలో బుధ వారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ వంటి గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లు ఉన్న తమైన చదువులు చదివి మన గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత, పీఈటీ రమణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తప్ప , డీవైఎఫ్ఐ యువజన సంఘం నేత వేపూర్ నరసింహ , ఉపాధ్యాయురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మున్సిపల్ కమిషనర్ సునీత



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థుల భోజనం ఉన్నత నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని నారాయణపేట మున్సిపల్ కమిషనర్ వి.సునీత అన్నారు. బుధవారం మున్సిపల్ కమీషనర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో మునిసిపల్ కమిషనర్ ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రత ప్రమాణాలను అంచనా వేసి అన్ని అడ్మినిస్ట్రేటివ్ రిజిస్టర్లను సమీక్షించారు. సిబ్బంది అంకిత భావంతో పని చేసినందుకు ప్రశంసించారు. కళాశాల మొత్తం నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థుల శ్రేయస్సు, అభివృద్ధిని నిర్ధారించడానికి ఈ ఉన్నత ప్రమాణాలను కొనసాగించాలని కమిషనర్ బృందాన్ని ప్రోత్సహించారు. జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ రషీద్, ఆర్.ఎల్.సీ ఖాజా బహుద్దీన్, జిల్లా కోఆర్డినేటర్ సలీం కళాశాల వంటగది, బియ్యం సరుకులు పరిశీలించారు. స్టాఫ్ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. మోడల్ ప్రశ్నల పరీక్ష ప్రక్రియను పరిశీలించి అధ్యాపక బృందాన్ని అభినందించారు. నీట్, జెఈఈ పరీక్షల నిర్వహణపై శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - నారాయణపేట

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్, యాద్గిరి రోడ్డు, సత్య నారాయణ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్ దగ్గర నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సి, లైసెన్స్, పెండింగ్ చలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్లో వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ తదితర వాటి పై నారాయణపేట పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 4, ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు 35 కేసులు18,500 రూ. జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పెండింగ్ ఈ చలాన్సు 61 కేసులు రూ.12,480 జరిమానా చెల్లిం చారని తెలిపారు. వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి త్వరలో నెంబర్ ప్లేట్స్ వేయించు కోవాలని మళ్లీ నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అవగాహన కల్పించారు. 8నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపె వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. చాలా మంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని, అలాంటి వాహనాలను ఎవరు ఉపయోగించరాదని, నెంబర్ ప్లేట్లను ఇష్టమొచ్చినట్లు రాసుకోవడం, అనవసర రాతలు రాయరాదని, నెంబర్లు కనిపించకుండా చేస్తున్నారని ఈలాంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనాల డాక్యుమెంట్స్ ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు.

షరతులు లేకుండా..
రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- బీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. వెంకోబా

నవ తెలంగాణ - నారాయణపేట

షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. వెంకోబా డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీకేఎస్ కార్యాలయంలో బుధవారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ మండలాల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ.వెంకోబా హాజరై మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులు వేయాలని, రైతులు ధరణి సమస్యలపై తమ భూ సమస్యలను మీ సేవలో అప్లికేషన్ పెట్టిన కూడా కొన్ని నెలల అయినా పరిష్కారం కావడం లేదని, రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధరణి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం ఉంటే రాబోవు రోజులలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు శరణమయ్య స్వామి, ఎస్.బాలప్ప, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, సహ కార్యదర్శులు మల్లికార్జున్, మైపాల్ రెడ్డి, రెవెన్యూ ప్రమోక్ ప్రభు మిస్కిన్, జిల్లా కోశాధికారి రంగారెడ్డి, నారాయణపేట పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప మేస్త్రి, తంగా విశ్వనాథ్ రెడ్డి, గొడుగు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రేపటి నుంచి ఉద్యోగులు సమ్మె



నవతెలంగాణ - మక్తల్

మక్తల్‌లో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు రేపటి నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు తహసీల్దార్‌కు, విద్యాశాఖ అధికారికి నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది మాట్లా డుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్నాం అని, గతంలో 24 రోజులు సమ్మె చేసినప్పుడు ప్రస్తుత సీఎం ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు హామీలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. రేపటి నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.సీ, సీ.ఆర్.సి కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా.. విక్రయాలు..!

- జోరుగా మద్యం వ్యాపారం
- ఇష్టారాజ్యాంగా విక్రయాలు
- జాడలేని ఎక్సైజ్ అధికారులు తనిఖీలు



నవ తెలంగాణ - ఊట్కూర్

ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా వాహనంలో మద్యం పెట్టుకుని గ్రామలలో తిరుగుతూ మద్యంను సరఫరా చేస్తుండడంతో పాటు మరో పక్క అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సంబంధిత అధికారుల జాడ లేకుండా పోయిందని మద్యం ప్రియులు వాపోతున్నారు. దీంతో ఇష్టారాజంగా గ్రామీణ ప్రాంతంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పడి అక్రమ మద్యం వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా వికసిస్తోంది. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని విమర్శలు లేకపోలేదు. ఊట్కూ ర్ మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామానికి ఏదో ఒక రోజు ఉదయం అయితే చాలు మద్యం కాటన్లతో నిండిన వాహనం తిరుగుతూ దర్జాగా బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు ఉదయం అయితే చాలు మినరల్ వాటర్ వాహనం వస్తదో లేదో తెలియదు గాని అక్రమంగా సరఫరా చేసే మద్యం వాహనం మాత్రం మండలంలో దర్శనమిస్తుంది. వాహనంలో మద్యంతో నిండిన మద్యం కాటన్లు పెట్టుకుని తమకు ఎవరు ఏమి చేయారని ఎవరూ పట్టించుకోరని దర్జాగా మద్యాన్ని సరఫరా చేస్తుండటం విశేషం. గ్రామాలలో వాహనాల ద్వారా మద్యం సరఫరా కావడంతో విచ్చలవిడిగా అక్రమంగా మద్యం అమ్మే దుకణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇంత జరుగుతున్న గ్రామీణ ప్రాంతాల వైపు ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవటం విచిత్రంగా ఉందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. విచ్చలవిడిగా మద్యం గ్రామాలలో దొరకటంతో మద్యం తాగే వారు ఎక్కువై పోతున్నారని, గ్రామీణ ప్రజల లో ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రత్యేక వాహనంలో మద్యం కాటన్లు పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల్లో మద్యాన్ని సరఫరా చేయటంతోనే గ్రామీణ ప్రాంతాల్లో పుష్క లంగా ఎప్పుడు వెళ్లిన మద్యం దొరుకుతుందని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అధికారులు స్పందించరా..?

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో నిత్యం ఏదో ఒక గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రత్యేక వాహనంలో మద్యం కాటన్ లు పెట్టుకొని సరఫరా చేస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే నాథుడే లేరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా వాహనంలో మద్యం సరఫరా చేస్తున్న వారిని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా మద్యం వ్యాపారం కొనసాగిస్తున్న వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎన్నికలప్పుడు..

ఎమ్మెల్యే ,ఎంపీ ఎలక్షన్ సమయంలో ఎక్కడ కూడా మద్యం సరఫరా కాకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పోలీసు తనిఖీలు చేపట్టేవారు. అప్పట్లో మద్యం గ్రామాలలో కనిపించకుండా ఉండేది .ఎన్నికల తర్వాత సంబం ధిత అధికారులు పోలీసులు పట్టించు కోకపోవడంతో గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం సరఫరా , అమ్మకాలు కొనసాగుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో మద్యాన్ని అరికట్టిన తీరును ప్రజలు అధికారులపై అప్పట్లో హర్ష వ్యక్తం చేశారు అలాంటి తీరు ప్రస్తుతం కనిపించడం లేదని, దీంతో గ్రామాలలో అక్రమంగా మద్యం వ్యాపారం కొనసాగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

జాడలేని ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

గ్రామీణ ప్రాంతంలో అక్రమంగా మద్యం వ్యాపారం కొనసాగుతున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల తనిఖీల జాడ లేకుండా పోయిందని, ప్రతినిత్యం మద్యం వాహనం తిరుగుతున్న గ్రామాలలో అక్రమంగా మద్యం వ్యాపారం సిట్టింగులు జోరుగా కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సై జ్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవ హరించడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి అక్రమంగా నడుస్తున్న వ్యాపారం ను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - మక్తల్

మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టీ సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య తెలిపారు. బుధవారం మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలన్నారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని , అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షీ టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని, ఇచ్చిన వారి వివ రాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని సూచించారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృథా తప్పా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. సెల్ఫోన్లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డీపీలను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని , అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని, అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, , విద్యార్థులు, షీ టీం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు
- నేడు రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ పట్టణ , పరిసర ప్రాంతాల్లో రాజకీయంగా, ఆర్థికంగా, వ్యవసాయ వనరుల కలిగిన ప్రాంతం, 7 మండలాలు కలిగిన నియోజకవర్గ కేంద్రం. రైల్వే స్టేషను, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా ఉన్న కేంద్రం ఈ మధ్యకాలంలోనే కోర్టు, ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రావడం జరిగిందని అన్నారు. కృష్ణ మండలంలో రైల్వే జంక్షన్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతం మన మక్తల్ నియోజకవర్గంలో ఉన్నవి సంగంబండ రిజర్వాయర్ ద్వారా నీటి వనరులు కలిగిన నియోజకవర్గం, 16 లిఫ్టులు కలిగిన ప్రాంతం అని, మునిసిపాలిటీ కేంద్రంగా కూడా ఉన్నదని అన్నారు. మాగనూరు , మక్తల్ పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టీల ఫ్యాక్టరీలు అనేకంగా వెలిశాయని అన్నారు. వ్యాపార కేంద్రంగా కూడా దినదిన అభివృద్ధి చెందుతున్నదని, ఇన్ని అర్హత కలిగిన మక్తల్‌ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాల విభజన సందర్భంగా మక్తల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని తెలిపిన నెరవేరలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మక్తల్ నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఉద్యమ నిర్మాణం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మక్తల్ నియోజకవర్గంను "రెవిన్యూ డివిజన్" గా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఉదయం 11గంటలకు నెహ్రూ గంజి (వ్యవసాయ మార్కెట్ యార్డ్)మక్తల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఏ సలీం, ఎస్ కిరణ్, సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు, టీయూసీ ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు వెంకటేష్, రాజు, పీ వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప 18వ పడిపూజ



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో బుధవారం జోగు చంద్రయ్య హైదరాబాద్ వెంకట్రావు గురు స్వామి ఆధ్వర్యంలో పాత కురువ గేరి భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వద్ద బుధవారం అయ్యప్ప పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శరణుఘోష లతో అయ్యప్ప స్వాములు, పేట తొలి ఆట పాటలతో,భక్తి పాటలతో, అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అయ్యప్ప గురు స్వాములు,108 కలిసి బిందెలతో చంద్రప్ప గురుస్వామికి స్థానాభిషేకం నిర్వహించి, అయ్యప్ప పడిపూజ స్వామి వారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి కన్నె స్వా ములు లంబడి రవి, రాఘవ స్వామి, మధు స్వామి, గురు స్వాములు జిన్నారం శ్రీనివాస్ గురు స్వామి, అడ్వకేట్ అయ్యప్ప గురు స్వామి, టీచర్ లక్ష్మయ్య గురుస్వామి, జోగు చంద్రప్ప స్వామి, కస్బే విజయ్ కుమార్ గురు స్వామి, ఉమేష్ గురుస్వామి, కస్బ కమలమ్మ స్వామి, దండు ఎర్రమ్మ స్వామి, మండల పరిధిలోని వివిధ గ్రామాలు నుండి అయ్యప్ప స్వా ములు, పెద్ద ఎత్తున తరలి వచ్చి18వ జోగు చం ద్రప్ప పడిపూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప, శరణం అయ్యప్ప అంటూ అభిషేక ప్రియనే శరణమయ్యప్ప, శరణుగోశాలతో మార్మో గింది. మణికంఠ స్వాములు, కత్తి స్వాములు, గదా స్వాములు, గురు స్వాములు, పడిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై మల్లయ్య, కురువ కుల, పెద్దలు గౌడు పెద్ద లక్ష్మయ్య, బొంబాయి అనుమంతు, జి రాఘవేందర్, లంబడి రాములు, దండు రాములు (కేడిఆర్), రచాల భీమరాజు, కృష్ణ చైతన్య, వార్డ్ మెంబర్ నాగరాజు, జె యాదయ్య, జె హనుమంతు, కస్బే మహేష్, బజరంగ్దళ్ కార్యవర్గ సభ్యులు కుమ్మరి రాజు స్వామి, కుసురు రవి, అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండలకేంద్రంలో శ్రీ గోశాల ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి శోభయాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి , మాజీ ఎంపీపీ మణెమ్మ, ఎల్కో టి నారాయణ రెడ్డి , జనార్దన్ రెడ్డి , మోహన్ రెడ్డి , మహేష్‌లతో పాటు భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి



నవ తెలంగాణ - నారాయణపేట

సమాజంలో ఆధ్యాత్మికం జ్ఞానం లౌకికంతో నడుచుకోవడానికి భగవద్గీత మార్గ దర్శకమని ప్రతి ఒక్కరూ భగవద్గీత పఠానాన్ని అలవర్చుకోవాలని యోగి అచ్యుత ఆశ్రమ సాధకుడు భగవద్గీత ప్రచారకులు గోవర్ధన్ శారి అన్నారు. బుధవారం సద్గురు అవధూత నర్సింహా స్వామి వారి మఠం లో ఎస్పీ బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గీత జయంతిని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు శ్రీకృష్ణ పరమాత్ముని చిత్రపటానికి భగవద్గీత గ్రంథాలకు పూజ నిర్వహించి గీత ప్రచారకులు గోవర్ధన్ శారిని పూల మాల, శాలువా, తలపాగ తోస త్కరించి మిఠాయిలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మఠం కమిటీ ఉపాధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ కళ్యాణి, బాల్ చందర్, దేవదత్త డగె, సంగ నర్సింహులు, కిరణ్ లాండ్గే, నాగరాజు, అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడికి ఖండన

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వై. నర్సిములు



నవతెలంగాణ - ధన్వాడ

హైదరాబాద్‌లో ఆదివారం మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ తండ్రీ కొడుకుల మధ్య జరిగిన కుటుంబ ఆస్తుల వ్యవహారంలో జరిగిన గొడవను అక్క డకు టీవీ9 రిపోర్టర్ కవరేజ్ చేయడానికి వెళ్లిన నేపథ్యంలో వారిపై మం చు మోహన్ బాబు వ్యక్తిగత సిబ్బంది టీవీ9 రిపోర్టర్ పై దాడి చేయడాన్ని తెలం గాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు వై నర్సి ములు దాడిని బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. మీడియా ప్రతి నిధులపై , జర్నలిస్టులపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ఉర్సు , జాతరోత్సవం

నవతెలంగాణ - ధరూర్

కె.టీ.దొడ్డి మండలం మల్లాపురం తాండ గ్రామంలోని ఈదమ్మమైసమ్మ దేవర మహోత్సవం , చింతలకుంట గ్రామంలోని ఆంజనేయస్వామి జాతర, గోకురుమయ్య ఉర్సు సందర్భంగా గ్రామాల పార్టీ నాయ కులు ఆహ్వాన మేరకు పాల్గొని, తేనీటి విందును స్వీకరించారు. అనంతరం బాసు హనుమంతు నాయుడును శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోనెష్ రాములు, ఎస్. రాము నాయుడు, రాజు నాయుడు, తిరుమలేష్, ముని మౌర్య, గంగాధర్, పొగాకు ఈరన్న,రంగా నాయక్, వీరేష్ నాయక్, ఆంజనేయులు, కృష్ణ, రాముడు, చిన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

జోగులాంబ-గద్వాల

గురువారం | డిసెంబర్ 12, 2024 | www.navatelangana.com

అర్హులకు లబ్ది చేకూర్చేందుకే సర్వే ..

• కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చేందుకు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ప్రక్రియను అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తు లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకానికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాల సేకరణను మొబైల్ యాప్‌లో పొందుపరచడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ ద్వారా సంబంధిత యాప్‌లో నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ఉందా? ఇంట్లో వివాహిత జంటల సంఖ్య, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరూ, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్క గృహమా తదితర అంశాలను పరిశీలిస్తూ ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేశారు. జియో టాకింగ్ ద్వారా ఫోటో తీసుకోబడుతుందనీ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లాగిన్ ఐడీలు అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్‌లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, ఎం.పీ.డీ.ఓ అజార్ మొహియుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'నూతన కోర్టు భవన సముదాయం..
పట్టణ సమీపంలోనే ఏర్పాటు చేయాలి '

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నూతన కోర్టు భవన సముదాయం జిల్లా కేంద్రానికి దూరంగా నిర్మానుష అనంతపురం గుట్టల వెనుక నిర్మించే ఉత్తర్వులు రద్దు చేసి పట్టణానికి సమీపంలో ఏర్పాటు చేయాలని టీపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకర ప్రభాకర్, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్ పాషా, జిల్లా కో కన్వీనర్ హనుమంతులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గద్వాల జిల్లా ప్రజల, కక్షిదారుల సౌకర్యార్థమై ప్రతి జిల్లాలో కోర్ట్ సముదాయమంతా ఓకేదగ్గర ఉండాలానే తలంపుతో ప్రభుత్వం నూతన కోర్ట్ భవన సముదాయాల్ని నిర్మించడానికి సన్నద్ధం కావడం అత్యంత ఆహ్వానించదగిన పరిణామమే అన్నారు. ఇందులో భాగంగా మన గద్వాలలోని కోర్టు కొరకు నిర్మించాల్సిన నూతన భవన సముదాయం కోసం పట్టణానికి సుదూరంగా ఉండే పూడూరు శివారుకు చెందిన అనంతపురం గ్రామ గుట్టల వెనుక నిర్మించాడానికి ఉత్తర్వులు వచ్చాయని, కక్షిదారులకూ, కోర్టుకు వచ్చే జనానికీ తీవ్ర అసౌకర్యంగా ఉండే నిర్మానుష ప్రాంతంలో కాకుండా గద్వాల పట్టణంలో అందుబాటులో ఉండే ప్రభుత్వ స్థలంలోనే నూతన కోర్టు సముదాయ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

టీఎస్ ఎంఈఎస్ఏ జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని చెన్నకేశవ సంగల పార్క్ క్రికెట్ స్టేడియం లో బుధవారం టీఎస్ ఎంఈఎస్ఏ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన షేక్ బషీర్ అహ్మద్‌ని స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నుకున్న సందర్భంగా ఆయన్ని సన్మానించారు. జిల్లా కొత్త ప్రెసిడెంట్‌గా మహమ్మద్ బషీర్ అహ్మద్‌ని ఎన్నుకున్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా షేక్ నదీమ్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్ జహురుద్దీన్, మహమ్మద్ ఖాజా పాషా, జాయింట్ సెక్రటరీగా మహమ్మద్ రఫీ, మహమ్మద్ మస్తాన్ వలి , ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండీ షేక్షావలి, రిజ్వాన , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కపిల్ హైమద్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఈఎస్ఏ జోగులాంబ గద్వాల జిల్లా అసోసియేషన్ సభ్యులు టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి భీమన్న, టీఎన్జీవోజిల్లా అధ్యక్షుడు నాగార్జున్ గౌడ్ , కోశాధికారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పవిత్రది ముమ్మాటికీ హత్యే

• చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



బోయ పవిత్ర, కుమ్మరి వినయ్ రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని గద్వాల్‌లో ఉంటున్నారనీ, మొదటి నుంచి వినయ్ పవి త్రను సరిగ్గా చూసుకోలేదనీ, వినయ్ పవిత్రను కట్నం కోసం వేధిస్తూ కొట్టే వాడని పవిత్ర తల్లిదండ్రులు చెప్పారనీ చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి తెలిపారు. పవిత్ర బీటెక్ అయిపోయి ప్రస్తుతం ఎంబీఏ చేస్తుందని పేర్కొన్నారు. ఈమె ఉద్యోగం వస్తే తన దగ్గర ఉండదని , పవిత్ర సర్టిఫికెట్స్ వినయ్ దగ్గర పెట్టుకున్నందుకు వినయ్‌పై మల్దకల్ పీఎస్‌లో పవిత్ర ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 8న (శనివారం) పవిత్ర ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తున్నట్లు ఆమె తండ్రి తెలుపుతున్నట్లు తెలిపారు. అప్పట్నుంచి వీళు ఆందోళన గానే ఉన్నారన్నారు. కులాంతర వివాహమైనందున వినయ్ (కుమ్మరి) పవిత్ర (బోయ) పవిత్ర తల్లి తండ్రులను వినయ్ పట్టించుకునేవాడు కాదని పవిత్ర చెల్లి చెప్పినట్లు పేర్కొన్నారు. ఆదివారం ఇద్దరి మధ్య గొడవ జరిగి డిసెం బర్ 10 మానవ హక్కుల దినం రోజు, వినయ్ , పవిత్రని హత్య చేసినట్లు తెలిపారు. గద్వాల్ జిల్లాలో జరుగుతున్న అసహజ మర ణాలపై పోలీసులు న్యా య విచారణ జరిపించాలన్నారు. పవిత్ర తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు.. పవి త్ర కేసును అసహజ మరణం కాకుండా వరకట్న హత్య గా నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు కూడా త్వరగా చేసి , కోర్టులో చార్జ్‌షీట్ త్వరగా నమోదు చేయాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గద్వాల్ జిల్లా కార్యదర్శి రేవతి, సభ్యురాలు వెంకటమ్మ పాల్గొన్నారు.

రోడ్డును బాగుచేయాలని..
పంచాయతీ కార్యదర్శికి వినతి

నవతెలంగాణ - మల్దకల్

బ్రహ్మోత్సవాల సందర్భంగా మండలంలోని తాటికుంట గ్రామానికి రోడ్డును బాగుచే యా లని గ్రామ యువకులు పంచా యతీ కార్యదర్శికి బుధవారం విన తి పత్రం అందజేశారు. నడిగడ్డల్లో జరిగే ఆది శిలాక్షేత్రం మల్దకల్ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని, మల్దకల్ కి రావాలంటే బీటీ రోడ్డు కాకుండా తాటికుంట నుంచి మల్దకల్ కు పెద్దొడ్డి గ్రామం సమీపం నుంచి మట్టి రోడ్డు అధ్వాన స్థితిలో ఉన్నందున దానిని బాగు చేయించాలని తాటికుంట గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని తాటికుంట గ్రామస్తులు తెలిపారు.



గద్వాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని..
మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పరిశ్రమలు, కమర్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబుని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రిని గద్వాల నియోజక వర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలనీ మా ప్రాం తం అన్ని విధాలుగా అనుకూలంగా మూడు రాష్ట్రాలకు కూడలిగా ఉందని , మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

రోల్ మోడల్‌గా ఎదగాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవించి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సాధించి రోల్ మోడల్‌గా ఎదగాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. బుధవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టీ.జీ. రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజీ (బాలుర)లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి పాఠశాలలోనే బస చేసి, ఉదయం విద్యార్థులతో కలిసి దినచర్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాలలో ఉదయం విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించి, తరగతి గదులు, మెనూ, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ఉదయం ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, కష్టపడే తత్వం, తమపై పూర్తి నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. హార్డ్ వర్క్ మాత్రమే కాదు, స్మార్ట్ వర్క్ కూడా ఈ రోజుల్లో చాలా అవసరమని సూచించారు. చదువుకోవడంతో పాటు దాని అర్థం, ప్రాధాన్యతను తెలుసుకోవాలని, భవిష్యత్‌లో ఆ విషయాలు ఎలా ఉపయోగపడతాయో గుర్తించాలని సూచించారు. మీ సీనియర్లు గొప్ప స్థాయిలో ఉన్నారని, వారిలా మీరు కూడా ఎదగాలన్నారు. ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు లాజికల్ ఆలోచనతో చదివి, రివిజన్, మోడల్ పేపర్ల ద్వారా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఉదయం, రాత్రి స్టడీ అవర్స్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో 10/10 జీపీఏతో కనీసం ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులవ్వాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యతో పాటు శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, ప్రతి రోజూ విద్యార్థులందరూ వ్యాయామం చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని, ప్రతి ఒక్కరూ రోల్ మోడల్‌గా నిలవాలని కలెక్టర్ హితబోధ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

• కలెక్టం బీ.ఎం సంతోష్

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని కొండేర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించి తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు చేరేలా కృషిచేసి వెనువెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. రోజు వారీగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు వివరాలు సేకరించి, ప్రతి రైతు నుంచి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తీసుకొచ్చారనే పూర్తి నివేదికను రూపొందించి అందుబాటులో ఉంచాలని తెలిపారు. స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. 24 గంటల్లో ఓపీఎం. ఎస్‌లో అప్డేట్ అయ్యేలా చూ డా లని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబ ంధించి అన్ని వివరాలు రిజిస్టర్‌లో నమోదుతో పాటు ఆన్‌లైన్‌లోని సమాచారంతో సమానంగా ఉండేలా సరి చూడాలని ఆదేశించారు. ప్రతి కేంద్రం లో జరుగుతున్న ప్రక్రియలను నిశితంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడా లని అడిషనల్ డీ.ఆర్.డీ.ఓలను ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ.2320 కాగా, సన్నాలకు అదనంగా రూ.500 బోనస్ అందించనున్నట్లు వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఏ విధంగానూ నిల్వ ఉండకుండా వీలైనంత త్వరగా మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో నర్సింహులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మప్ప స్వామి వీడియో సాంగ్ చిత్రీకరణ

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్ర నివాస స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) సందర్భంగా రావే పిల్లో సుందరి.. మల్దకల్ తిమ్మప్ప జాతరకు వీడియో పాట చిత్రీకరణను బుధవారం పూజలు నిర్వహించి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, కార్యనిర్వహణ అధికారి సత్యాచంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాల్లో ఈ పాట చిత్రీకరణ జరగటం ఎంతో సంతోషకరంగా ఉందని , రాబోయే రోజుల్లో తిమ్మప్ప స్వామి వారి చరిత్రను సినిమా రూపంలో చిత్రీకరిం చి ప్రజలకు తెలియజేయాలని కోరారు. అలాగే స్వామివారిపై పాట రాసిన ముత్యాల నరసింహులు వీడియో రూపంలో చిత్రీకరిస్తున్నటువంటి ఈ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీరేంద్ర దాస్, మధుసూదనాచారి, రమేష్, రవి, పట్వారి అరవిందరావు, వెంకటన్న, చంద్ర శేఖర రావు, సీతారాం రెడ్డి, వెంకటన్న భీష్మచారి, మంగలి మలకల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం..



మండలంలోని పాల్వాయి గ్రామంలో మంగళవారం రాత్రి మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో నల్లారెడ్డి చింతల ముని బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నల్లారెడ్డి చింతలముని గారి రథోత్సవానికి మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి దంపతుల తో పాటుగా కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ ఆర్.ఎల్లప్ప ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ భజన భక్తులు,గ్రామ ప్రజ లంతా కలిసి భక్తి శ్రద్ధలతో రథోత్సవాన్ని లాగారు. ఈ జాతర మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్, పంచాయతీ సెక్రెటరీ ఎండీ. ఖాజా మీరుద్దీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్వామిజీకి ఘన స్వాగతం..



మండల కేంద్రంలోని ఆది శిలా క్షేత్రం స్వయంభు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉడిపి ఫలిమార్ మఠాధిపతులు విద్యాధీశ తీర్థ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసిన సందర్భంగా స్వామీజీకి ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు ఈఓ సత్య చంద్రారెడ్డి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దేవా లయంలో పూజలు నిర్వహించి వేద పాఠశాలను సందర్శించారు. దేవాల యం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామం సంకీర్తన కార్యక్రమానికి హాజరయ్యారు. శ్రీ మూలరాముల పూజలు నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామీజీ ఆశీస్సులు పొందారు.

వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి : ఏఐఎస్ఎఫ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోనీ ప్రభుత్వ షెడ్యూల్డ కులాల, బాలుర వసతి గృహం- బీ హాస్టల్ ను ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం విజిట్ చేసి హాస్టల్స్‌లో వున్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ హాస్టల్ లోని విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారం అందించకపోవడం వలన అనేక జిల్లాలోని విద్యార్థులు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురై కొంత మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని, అలాగే మరికొంత మంది విద్యార్థులు హస్పిటల్‌లో చికిత్స పొందుతు న్నార న్నారు. నాణ్యమైన బియ్యం, హెల్దీ కూరగాయలు కూడిన ఆహారం విద్యార్థులకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థుల్లో చాలా మంది పేద విద్యార్థులే వున్నారని,అలాంటి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. హాస్టల్ లోనీ విద్యార్థులు గదులలోనీ కిటికీలు సక్రమంగా లేకపోవడంతో గదులలోనికి దోమలు రావడం జరుగుతుండటంతో విద్యార్థులకు టైఫాయిడ్, మలే రియా వంటి జ్వరాల బారిన పడే అవకాశాలు న్నాయన్నారు. విద్యార్థులకు సరిపడే విధంగా బాత్రూమ్ లు లేవని, కొత్త బాత్రూమ్ లు నిర్మించడం ఇంకాపూర్తి చేయలేదని వెంటనే వాటిని పూర్తి చే యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహా య కార్యదర్శి, నరేష్, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

• ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర గణితం ప్రతిభ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్ల జ్యోతి హాజరై ఆవిష్కరించారు. అనంతరం గణిత శాస్త్రంలోని ఉపాధ్యాయులను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అంది ంచి ఘనంగా సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా గణిత ప్రతిభ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా మన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించుకోవడం వల్ల గణిత పరీ క్షలు రాష్ట్రంలో మన జిల్లాకు పేరు తెచ్చే విధంగా ప్రతి విద్యార్థి మంచిగా రాయాలని, ఈ పోటీ పరీ క్షలు నిర్వహించుకొని ఇలాంటి పోటీ పరీక్షలు మన విద్యార్థులు తమ నైపుణ్యతను చూపించా లన్నారు. ఎమ్మెల్యే పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మన ప్రాంతంలోని బాలిక పాఠశాలలను అన్ని హంగు లతో ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా గద్వాల బాలికల ఉన్నత పాఠ శాలను ప్రవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే విధ ంగా కృషి చేస్తారన్నారు. ఎమ్మెల్యేతో పాటు తను కూడా ఈ పాఠశాల అభి వృద్ధికి తనవంతు ఎమ్మెల్యే కి ప్రోత్సహి స్తామని పేర్కొన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గణిత పరీక్ష కాకు ండా భవిష్యత్తులో అన్ని రకాల టాలెంట్ టెస్ట్ లలో పాల్గొనాలన్నారు. విద్యా ర్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యతను కలిగి ఉండాలని కోరారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మీ తల్లి దండ్రులు, పాఠ శాలకు గద్వాల ప్రాంతానికి పేరు ప్రతిష్ఠలు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. పాఠశాల అభి వృద్ధికి ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచ్ మహబూబ్, మహిళా నాయకురాలు రాధా , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటీ పైప్‌లైన్ ధ్వంసం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల పట్టణంలోని నది అగ్రహారం రోడ్డులో గల పీజేపీ కెనాల్ దాటిన తర్వాత కరెంట్ ఆఫీస్ ఎదు రుగా లేట్ శేషన్ గౌడ్ సమాధి కాంపౌండ్ నందు తాగునీటి పెప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతున్నాయని మాజీ కౌన్సిలర్లు సరస్వతి రామన్ గౌడ్, అరుణ సూర్య గౌడ్లు అధికారులకు సూచించారు. ఆట్టి నీరు మడుగుల నిలిచి కలుషిత మవుతున్నాయని గతంలో అధికారులకు తెలిపామని అన్నారు. వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్ స్పందించి పైపులైన్ లీకేజీ సరి చేయించి నీరు వృధా కాకుండా చేయాలని వారు కోరుతున్నారు.

మోహన్‌బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

• దళితజర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగుజాన్

నవతెలంగాణ - ధరూర్



జర్నలిస్ట్‌లకు మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవ స్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినిమాలో రౌడీయిజం చేసినట్లు, నిజ జీవితంలో జర్నలిస్ట్ లపై రౌడీయిజం చేస్తూ, జర్నలిస్ట్ లపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తండ్రి, కొడుకుల మధ్య ఆస్తి తగాదాలలో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను టార్గెట్ చేసి, దాడి చేయడమే కాకుండా దుర్భాషలాడి జర్నలిస్ట్‌ల మనో భావాలను దెబ్బతీసిన మోహన్‌బాబు తక్షణమే జర్నలి స్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టుకు ఏం జరిగినా పూర్తిబాధ్యత మోహన్‌బాబుదేనని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

మాజీ ఎంపీపీని పరామర్శించిన..
కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏ. రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ - మల్దకల్



మాజీ ఎంపీపీ గోవింద్ గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న వైద్య చికిత్సా అనంతరం ఆయన స్వగృహంలో బుధ వారం జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు భగవంతు, సిక్కిల మల్దకల్, తిమ్మప్ప, మల్లిగౌడ్, పుర్రె నాగన్న, గంగన్న, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో..
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

నవతెలంగాణ - ధరూర్



కేటీదొడ్డి మండల కేంద్రంలో వీరన్న పవిత్రల వివాహ వేడుకలో జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జీ సరి తమ్మ ఆదేశాల మేరకు.. కాం గ్రెస్ జిల్లా నాయ కులు పాల్గొని నూతన దంపతులకు అక్షిం తలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయ కులు పాత పాలెం ఆనంద్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, క్రాంతి, ఈశ్వర్, కుర్వ శ్రీనివాసులు, ధరూర్ రవి, బోరుబండి వీరన్న, గుంతాబాయి శ్రీను, లక్ష్మణ, తిరుపతి, జంగిలప్ప, శ్రీకాంత్,రమేష్ పాల్గొన్నారు.